# పద్మాదేవేందర్‌రెడ్డి మాఇంటి ఆడబిడ్డ

**ఈ అభివృద్ధి కొనసాగాలంటే ఆమెను మరోసారి ఆశీర్వదించండి..**

**మెదక్‌లో మున్నూరుకాపు కృతజ్ఞత సభలో మంత్రి గంగుల కమలాకర్**

**మున్నూరుకాపుల సంక్షేమానికి పెద్దపీట**

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

మెదక్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాఇంటి ఆడబిడ్డ అని, ఆమెను మరోసారి ఆశీర్వదించండని మంత్రి గంగుల కమలాకర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మెదక్ వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో మెదక్ జిల్లా మున్నూరుకాపు అధ్యక్షుడు బట్టి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. సభకు మంత్రి గంగుల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మెదక్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, మరోసారి ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. మున్నూరుకాపు ఓట్లతోనే పద్మాదేవేందర్‌రెడ్డి గెలుస్తుందని ధీమా వ్యకం చేశారు. మెదక్ జిల్లాలో ప్రభుత్వం రూ.కోటితో ఎకరం స్థలంలో మున్నూరుకాపు భవనానికి నిధులు కేటాయించారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుతంత్రాలు చేసినా మెదక్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో మున్నూరుకాపు కులస్తులు ఉన్నారని, సీఎం కేసీఆర్ తెలంగాణలో వారిని రాజకీయంగా ఆదరించారని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో మున్నూరుకాపులను ఏ పార్టీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుల సంఘాల భవనాలకు నిధులు అడిగితే అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వెకిలిగా నవ్వుతూ అవమానించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లోని కోకాపేట నడిబొడ్డున ఐదు ఎకరాల భూమిని మున్నూరుకాపులకు ఇచ్చారని, ఇప్పుడు దాని విలువ రూ.500 కోట్లు ఉంటుందని తెలిపారు. సీఎం కేసీఆర్ కులానికి గౌరవం ఇచ్చారని, ఆయనకు రుణపడి ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ మొదటి మేయర్ మున్నూరుకాపు ముద్దుబిడ్డ బొంతు రామ్మోహన్‌ను నియమించగా, రెండోసారి సైతంకూడా మేయర్‌ను మున్నురుకాపు బిడ్డకు ఇచ్చారని మంత్రి గంగుల కమలాకర్ గుర్తు చేశారు. మంత్రి హోదాకు సమానమైన ఆర్టీసీ చైర్మన్ పదవిని సోమారపు సత్యనారాయణకు ఇచ్చారని, మంత్రి పదవులను జోగు రామన్నతో పాటు తనకూ ఇచ్చారని గుర్తుచేశారు. కాళేశ్వరం నీళ్లతో భూమికి బరువైన పంటలు పండిస్తున్నామని, వలసలు తక్కువై వ్యవసాయం ప్రాధాన్యత పెరిగిందన్నారు. రైతులు, ముఖ్యంగా మున్నూరూ కాపులకు పరపతి పెరిగిందన్నారు. ఒకప్పటి పలసల తెలంగాణను ఊహించుకొని, ఇప్పటి తెలంగాణను చూస్తుంటే అద్భుతంగా ఉందన్నారు.

**మున్నూరుకాపుల సంక్షేమానికి పెద్దపీట..**

**– రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఏ కులానికి ఇవ్వని ప్రాధాన్యత మున్నూరు కాపు కులానికి ఇస్తున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మున్నూరుకాపు సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని, రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్‌కు మున్నూరు కాపులు అండగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో 9 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులతోపాటు రెండుసార్లు ఆర్టీసీ చైర్మన్ పదవిని, జీహెచ్ఎంసీ మేయర్ పదవిని రెండుసార్లు మున్నూరు కాపు కులానికి ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ అడ్రస్ ఉండదని జోస్యం చెప్పారు. ఆ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మితే మోసపోతామరన్నారు. మరో ఐదేండ్ల పాటు కేసీఆరే సీఎంగా ఉంటారని పిలుపునిచ్చారు.



మెదక్‌లో సభకు హాజరైన మున్నూరు కాపులు తదితరులు

**మున్నూరుకాపులు మాట ఇస్తే తప్పరు..**

**– మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



మున్నూరుకాపు కులస్తులు మాట ఇస్తే తప్పరని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మున్నూరుకాపుల సహకారం మరువలేనిదని తెలిపారు. సీఎం కేసీఆర్ మాట ఇచ్చిన ప్రకారం మెదక్ జిల్లాగా ప్రకటించారని పేర్కొన్నారు. ఇప్పుడు ఇక్కడే అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. మున్నూరుకాపు కులస్తులు మాట ఇస్తే తప్పరని, రానున్న ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలవాలని కోరారు. మెదక్ పట్టణంలో మున్నూరుకాపు ఆత్మగౌరవ భవనానికి ఒక ఎకరం భూమితో పాటు రూ.కోటి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, ఉపాధ్యక్షుడు బట్టి జగపతి, కల్లూరి హన్మంత్‌రావు, దేమ యాదగిరి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకు లు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, డాక్టర్ శివ దయాళ్, ఎంపీపీలు సబిత, సిద్ధరాములు, కౌన్సిలర్లు ని ర్మల, చందన, ము న్నూరుకాపు కులస్తులు తదితరులు ఉన్నారు.

# నేడు నారాయణఖేడ్‌కు సీఎం కేసీఆర్

**ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రూపేశ్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**



సీఎం సభాస్థలి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేశ్

నారాయణఖేడ్, అక్టోబర్ 29: నారాయణఖేడ్‌లో సోమవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సభ కోసం కరస్‌గుత్తి రోడ్డు పక్కనున్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేస్తుండగా, సభాస్థలి సమీపంలోనే హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. 50 వేల మంది జన సమీకరణే లక్ష్యంగా సభ నిర్వహిస్తుండగా, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో మొత్తం ఆరు ప్రదేశాలను వాహనాల పార్కింగ్‌కు కేటాయించగా మన్సూర్‌పూర్ చౌరస్తా, నాగల్‌గిద్ద రోడ్డు వద్ద, మనూరు రోడ్డు వద్ద, పంచగామ కమాన్ వద్ద, సేవాలాల్ చౌక్ వద్ద పార్కింగ్ ఏరియాలను ఏర్పాటు చేయగా, వీఐపీల కోసం సభాస్థలికి సమీపంలో వాగ్దేవి జూనియర్ కళాశాల వద్ద వాహనాల పార్కింగ్‌కు కేటాయించారు. 450 మంది పోలీసులు విధులు నిర్వహిస్తుండగా, పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సభాస్థలి వద్ద ప్రత్యేక భద్రత ఉంటుంది. ఆదివారం భద్రతా ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా ఎస్పీ రూపేశ్ సభాస్థలిని సందర్శించి, స్థానిక డీఎస్పీ వెంకట్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. సీఎం సభాస్థలితో పాటు హెలిప్యాడ్ వద్ద డాగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు.

**రికార్డు స్థాయి మెజార్టీయే లక్ష్యం..**

రెండు ఎన్నికల్లోనూ ప్రజల ఆశీస్సులతో తాను భారీ మెజార్టీతో గెలుపొందగా, ఈసారి ప్రజల స్పందన చూస్తుంటే రికార్డుస్థాయి మెజార్టీ ఖాయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే సీఎం సభా ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. సోమవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు వచ్చేందుకు ప్రజలు ఉత్సాహంతో ఉన్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమాలతో ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# పటాన్‌చెరులో కదం తొక్కిన గులాబీదళం


**జనసంద్రమైన పటాన్‌చెరు పట్టణం**

**ఎమ్మెల్యేకు మద్దతు ప్రకటించిన ఉత్తర భారతీయులు**



పటాన్‌చెరులో బీఆర్‌ఎస్ శ్రేణుల ర్యాలీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 29: పటాన్‌చెరులో గులాబీదళం కదం తొక్కింది. బీఆర్ఎస్‌లో పటాన్‌చెరు నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు చేరారు. వారిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె సత్యనారాయణ, యూపీ మాజీ ఎమ్మెల్యే మనోజ్‌కుమార్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలో ఎటు చూసినా బీఆర్ఎస్ శ్రేణులతో జనసంద్రమైంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కదిలిరావడంతో పట్టణమంతా గులాబీమయమైంది. మైత్రీ మైదానం నుంచి జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్ వరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు పట్టణ సీనియర్ నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి, కృష్ణయాదవ్, సంతోష్‌యాదవ్, మహేశ్ యాదవ్, మల్లేశ్‌యాదవ్, కాజీపల్లి, ముత్తంగి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ పదేండ్లలో చేసిన అద్భుతమైన ప్రగతిని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పటాన్‌చెరులో తాను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ మాట్లాడుతూ పటాన్‌చెరులో ప్రతి ప్రాంతం వారు మాకు సోదర సమానులన్నారు. వారి అభ్యున్నతికోసం పాటుపడుతామన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, వివిధ సంఘాల నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, పుష్పానగేశ్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, నర్రా భిక్షపతి, వరప్రసాద్‌రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, గూడెం యాదమ్మ, గూడెం కల్పన, శ్రీధర్‌చారి, సందీప్ షా, పార్టీ పట్టణాధ్యక్షుడు అఫ్జల్ అలీ తదితరులు పాల్గొన్నారు.



భాస్కర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ఎమ్మెల్యే కోసం ప్రచారం చేస్తా..**

**– ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ముస్లింపుర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మనోజ్‌కుమార్ ఠాకూర్**



ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల ప్రజలుండే ప్రాంతాల్లో నెల రోజుల పాటు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోసం స్వచ్ఛందంగా ప్రచారం చేస్తానని ముస్లింపుర మాజీ ఎమ్మెల్యే మనోజ్‌కుమార్ ఠాకూర్ అన్నారు. హిందీ మాట్లాడే వారి జనాభా పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎక్కువగా ఉందని, వారికి ఎమ్మెల్యే మంచితనం తెలపాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తనకు పటాన్‌చెరు నుంచి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ, శంకర్‌యాదవ్‌తో మంచి సాన్నిహిత్యం ఉందన్నారు. వారందరి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రచారం చేసి బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

**కేరళ సంక్షేమ సంఘం ఏకగ్రీవ మద్దతు**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి కేరళ రాష్ట్రం వాసులకు చెందిన మలయాళీ సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్‌లో కేరళ రాష్ట్రీయులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వారంతా ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. కేరళ మలయాళీ సంక్షేమ సంఘం తరపున ఎమ్మెల్యేను గెలిపించుకుంటామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా కేరళ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఎమ్మెల్యేకు మద్దతుగా ఉంటామని, ఎన్నికల్లో విజయం సాధించేలా సహకారం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేశ్‌యాదవ్, కేరళ మలయాళీ అసోసియేషన్ ప్రతినిధులు వినోద్, బినోయ్ జోసెఫ్, సలీం, వాసుదేవన్, ప్రసాద్, అజయన్, మధుసూదన్ పిల్లై తదితరులు పాల్గొన్నారు.